ప్రజాశక్తి

మంగళవారం 11 ఏప్రిల్ 2023 5 అనంతపురం

వేలంపాట ద్వారా విక్రయాలు జరపాలి

అనంతపురం కలెక్టరేట్ : చీనీ కాయల మార్కెట్‌లో వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా నాయకులు ఎండీ.రాముడు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ ఎం.గౌతమిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 33 వేల హెక్టార్లకు పైగా చీనీ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. పెరిగిన ఎరువులు, పురుగుల మందుల వల్ల రైతులు పెట్టుబడులు పెరగడంతో రైతులు అప్పులు చేసి, పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. వచ్చిన పంట మార్కెట్‌కు తీసుకువస్తే మార్కెట్‌లో సరైన ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొని, బయట వ్యాపారులకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే చీని కాయలను వేలం పాట ద్వారా అమ్మకాలు జరిగేలా చూడాలని కోరారు. మోసం చేస్తున్న వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసి, రైతులకు మంచి ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆత్మకూరులోని బొప్పాయి తోట

'బొప్పాయి'కి వైరస్

◆భారీగా తగ్గిన దిగుబడి ◆ధరలూ అంతంత మాత్రమే
◆పెట్టుబడి కూడా రావడం లేదంటున్న రైతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

బొప్పాయి పంటకు తెగుళ్ల సోకాయి. దీంతో దిగుబడి భారీగా తగ్గింది. కాయ పెరిగే సమయంలో తెగుళ్ల పట్టుకోవడంతో పంట మొత్తం చేతికందకుండా పోతోంది. దీనికి తోడు ధర కూడా పతనం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మండలంలోని వై.కొత్తపల్లి, సింగంపల్లి, పంపనూరు, గోరిదిండ్ల, మదిగుబ్బ తదితర గ్రామాల్లో 300 ఎకరాల్లో బొప్పాయి సాగు చేశారు. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.80 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. ఈ పంటకు వైరస్ మూలంగా ఆకులు ముడుచుకపోయి, పండుబారాయి. దీంతో దిగుబడి తగ్గింది. ఎకరాకు 30 టన్నులు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 10 టన్నులు మాత్రమే వస్తోంది. పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత నెలలో టన్ను రూ.18 వేలు ధర పలికింది. ప్రస్తుతం రూ.8 వేలకు పడిపోయింది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. రంజాన్ మాసంలో ప్రతి ఏడాది బొప్పాయి పంటకు అధిక ధరలు ఉండేవి. ఈ ఏడాది ధరలు పతనం అవడంతో రైతులకు నష్టాలు మిగిలాయి. ఇక ధరలు కూడా వ్యాపారులు నిర్ణయించిన మేరకే విక్రయించాల్సి వస్తోంది. ఒక్క ఆత్మకూరు మండలంలోనే పెట్టుబడి రూపంలో బొప్పాయి రైతులు రూ.2 కోట్ల వరకు నష్టపోతున్నట్లు తెలుస్తోంది. రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ద్వారా ఉద్యాన పంటలకు రాయితీలు అందడం లేదు. బొప్పాయికి సోకిన వైరస్ నిర్మూలనకు సూచనలు, సలహాలు ఇచ్చిన దాఖలాలూ కన్పించడం లేదు. ఇప్పటికైనా ఉద్యానశాఖ అధికారులు స్పందించి తెగుళ్ల నివారణకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

◆ కలెక్టర్ ఎమ్.గౌతమి ◆బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అనంతపురం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కలెక్టర్ ఎమ్.గౌతమి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా అభివృద్ధికి వనరులు మెండుగా ఉన్నాయన్నారు. గతంలో తాను జిల్లాలో ఆర్డీవోగా పని చేసిన అనుభవంతో జిల్లాను అభివద్ధి పథంలో ముందు నిలుపుతానన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా పరిపాలనలో మార్పులు వచ్చాయన్నారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించే అవకాశం దక్కిందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కషి చేస్తానన్నారు.

నూతన కలెక్టర్‌కు అధికారుల స్వాగతం

బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎమ్.గౌతమి

కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమిని పలు శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్అండ్‌బి అతిథి గహం వద్ద బస చేసిన కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ స్వాగతం పలికారు. కలెక్టరేట్లో డీఆర్వో గాయత్రీ దేవి, కలెక్టరేట్ ఏవో విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డీఏపీఆర్వో గురుస్వామి శెట్టి, ఎల్డీఎం నాగరాజ రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

ఆర్డీవో నుంచి కలెక్టర్ వరకు..

కలెక్టర్ ఎమ్.గౌతమి మొదటగా 2007 నుంచి 2009 వరకు చిత్తూరు జిల్లాలో ప్రొబేషనరీ డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2009 నుంచి 2012 వరకు అనంతపురం ఆర్డీవోగా పనిచేశారు. 2012-15 వరకు నెల్లూరు డ్వామా పీడీగా, 2015-19 వరకు టీటీడీ డిప్యూటీ ఈవోగా, 2019-22 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా, 2022-23 వరకు తిరుపతి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సీఈవోగా పలు పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : స్పందన కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై అందించే అర్జీలకు నాణ్యమైన సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఒ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీవో మధుసూదన్, అన్సెట్, సిఇఒ కేశవనాయుడు, జెడ్పీ సిఇఒ భాస్కర్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లా నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 228 అర్జీలను అందించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించబడే సమస్యలు కూడా జిల్లా కేంద్రానికి వస్తున్నాయని, వీటిని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. పిటీషన్లు గడువు తీరేంత వరకు వేచి చూడకుండా అధికారులు సకాలంలో వాటిని పరిష్కరించాలన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా, వారికి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధిచేకూర్చేలా అధికారులు పనిచేయాలన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తున్ని పరీక్షిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్

ములకలపెంట గ్రామంలో

వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి

◆గ్రామస్తులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించాలి
◆మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు మండల పరిధిలోని ములకలపెంట గ్రామంలో కిడ్నీ సమస్యలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం 'అనంత ఉద్దానం' అనే శీర్షికతో ములకలపెంట గ్రామంలో కిడ్నీ సమస్యలపై ప్రజాశక్తి కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన డా॥గేయానంద్ సోమవారం నాడు ఆ గ్రామంలో పర్యటించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కిడ్నీ జబ్బుకు ఏ విధంగా గురైయ్యారు... అందుకు సంబంధించిన విషయాలపై ఆరా తీశారు. బాధితులు చికిత్సలు చేయించుకున్న మెడికల్ రిపోర్టులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ములకలపెంట గ్రామంలో మూత్రపిండాల వ్యాధితో ఇద్దరు మరణించడం, ఐదుగురు మంచాన పడటం సాధారణ విషయం కాదన్నారు.ఒకే గ్రామంలో ఇంతమంది కిడ్నీ వ్యాధికి గురవడం అసాధారణ విషయం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ గ్రామంలో వైద్య పరీక్షలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. జనరల్, బయోక్రిటిక్, ఎస్‌పిఎం శాఖలు, మెడికల్ కాలేజ్ విద్యార్థులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థు రక్తం, సీరం తదితర పరీక్షలను నిర్వహించాలన్నారు. బీపీ, షుగర్ వల్ల కూడా కిడ్నీ వ్యాధి వస్తుందని ఆరకమైన పరీక్షలు కూడా చేయాలన్నారు. ఈ పరీక్షల్లో వ్యాధిగ్రస్తులు 10 శాతం ఉంటే సాధారణ విషయంగా, 20 శాతం కంటే ఎక్కువగా ఉంటే అసాధారణమైన విషయంగా పరిగణించాలన్నారు. ఇప్పటికే వ్యాధితో మంచాన పడ్డ వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వారి కుటుంబాలకు అవసరమైన ఆర్థిక, వైద్య ఇతర సాయాన్ని ప్రభుత్వమే భరించాలని కోరారు. డయాలసిస్ చేయించు కోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్తున్న బాధితులకు ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. భూగర్భ నీటిశాఖ అధికారులు సైతం గ్రామంలో నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపాలన్నారు. ములకలపెంట గ్రామంలోని కిడ్నీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఆర్‌కె.నాయుడు. సిఐటియు మండల కార్యదర్శి కసాపురం రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకుడు వైటి.చెరువు రమేష్ ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కుందుర్పి : రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచి మారుతేశ్వరి రామ్మూర్తి పేర్కొన్నారు. సోమవారం కుందుర్పి మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకి రాష్ట్ర అభివద్ధి కొరకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మండల కన్వీనర్ రాము, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, స్కూల్ కమిటీ ఛైర్మన్ లక్ష్మణమూర్తి, మండల కన్వీనర్ తనయుడు నరేష్, ఫీల్డ్‌అసిస్టెంట్లు, సచివాలయ కన్వీనర్లు, డీలర్లు, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఎం.మూర్తి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్‌లెట్లు అందజేస్తున్న వైసిపి నాయకులు

రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్లు వెనక్కు..

◆ అన్ని సామాజిక వర్గాలకూ సబ్సిడీ రుణాలు ◆ పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి-శింగనమల

వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్ల వెనక్కు వెళ్లిందని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. లోకేష్ యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో సోమవారం 66వ రోజు కొనసాగింది. ఉదయం 8 గంటలకు సోదనిపల్లి క్రాస్ నుంచి పాదయాత్ర ప్రారంభం అయ్యింది. పెద్దమట్లగొంది, చిన్నమట్లగొంది, సలకంచెరువు, కొరివిపల్లి, ఉల్లికల్లు గ్రామాల్లో కొనసాగింది. ఉల్లికల్లులో రాత్రికి బస చేశారు. సోదనపల్లి గ్రామ వద్ద గ్రామ శివారు వద్దకు రాగానే అక్కడ గొర్రెల పెంపకందారులు కన్పించారు. లోకేష్ వారివద్దకెళ్లి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దమట్లగొందిలో యాదవ సామాజిక వర్గీయులతో చిన్నమట్లగొందిలో స్థానికులతో మాటామంతీ నిర్వహించారు. సలకంచెరువులో గాండ్ల, ఎస్సీ సామాజిక వర్గీయులతో ముఖాముఖి నిర్వహించారు. కొరివిపల్లి ఉల్లికల్లులో స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో లోకేష్ మాట్లాడారు. వైసిపి అధకారంలోకి వచ్చాక కార్పొరేషన్లు ఎందుకూ పనికి రాకుండా పోయాయన్నారు. ఏ ఒక్కరికీ సబ్సిడీ రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర అభివద్ధి 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రం అభివద్ధి జరగాలంటే ప్రజలు టిడిపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, ముస్లిం, మైనార్టీ వర్గాల వారందరి అభివృద్ధికి చేయూతనిస్తామన్నారు. సలకం చెరువు గ్రామంలో బిసిలతో నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బాధ్యతను అధికారంలోకి రాగానే టిడిపి తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులు చదవుతున్న పుస్తకాలు చాలా ఏళ్లకాలం నాటివి, వాటిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యా వ్యస్థను మారుస్మాన్నారు. విద్యలో ప్రభుత్వ, ప్రయివేటు రెండు కలగలిసి వెళ్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. గొర్రెల పెంపకం దారులతో లోకేష్ మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పథకాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణి, టూమెన్ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఎంఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకాపరులతో మాట్లాడుతున్న నారా లోకేష్

పాదయాత్ర చేస్తున్న లోకేష్

లీజు ఒక చోట తవ్వడం మరోచోట..!

భూ అక్రమాలు, మట్టి మాఫియా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
లీజుదారుని అక్రమాలపై ఎమ్మెల్యే స్పందించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సర్వే నెంబరు 396-7లో గ్రావెల్ తవ్వి అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న మట్టి వ్యాపారులు, భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం బృంద సభ్యులు బుక్కరాయసముద్రం మండలంలోని గ్రావెల్ తవ్వి మట్టి అమ్ముకుంటున్న లీజుకు సంబంధించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో భూకబ్జాలు భూ అక్రమాలు ఎలా జరుగుతున్నాయో ఈ ప్రాంతాన్ని చూస్తే తెలుస్తుందన్నారు. లీజు పేరుతో మట్టి మాఫియా పెరిగిందన్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన తర్వాత లీజుకు కేటాయించిన భూమిలో కాకుండా రైతుల భూముల్లోనూ రోడ్ల వైపున అనుమతులులేని ఇతర భూముల్లో మట్టిని తవ్వుకుంటూ అమ్ముకుంటున్నారని తెలిపారు. ట్రాక్టర్‌కు రూ.350 చొప్పున వసూలు చేసుకుని వందల ట్రాక్టర్లతో మట్టిని తవ్వుకొని అమ్ముకున్నారని తెలిపారు. అత్త సొమ్ము..అల్లుడు పెత్తనం అన్న చందాన భూ వ్యాపారుల వైఖరి ఉందన్నారు. సమీపంలో ఉన్న రైతుల భూముల్లో కూరపాటి సుధాకర్ తండ్రి నారాయణ శెట్టి, సురేష్ రాజా సన్నాఫ్ నారాయణ శెట్టి భూముల్లోని మట్టిని తవ్వుకుని అమ్ముకున్నారని బాధితులు సిపిఎం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అనుమతి లేని రైతుల భూముల్లో మట్టిని అమ్ముకున్న లీజ్‌దారులపై చర్యలు తీసుకోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. భూకబ్జాలు, అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని మాటలు చెప్పడం తప్ప ఆచరణలో చేసింది శూన్యం అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి ఉంటే భూకబ్జాలు, అక్రమాలు, మట్టి వ్యాపారం పేరుతో రైతుల భూమిని మట్టిని తరలించడాన్ని ఎందుకని నివారించలేకపోతున్నారో సమాధానం చెప్పాలన్నారు. మౌనంగా ఉండటం కూడా ప్రజలకు నష్టమే అన్నారు. అక్రమాలపై విచారణ చేపట్టాలన్నారు. బాధ్యులపై, లీజుదారునిపై కేసు పెట్టి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కాని అలా జరగలేదన్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం అన్యాయం అన్నారు. దేవుడి గుడికి దారి లేకుండా చేసి బండలపై ప్రతాపం చూపటం ఏమిటని ప్రశ్నించారు. ఈ నక్కలతిప్పకు సంబంధించిన మట్టి కోసం కొండలో ఉన్న నాగమల్లేశ్వర దేవాలయానికి సంబంధించిన రస్తాను చెరిపేసి, బండలను పగలగొట్టిన దేవుణ్ణి సైతం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టిని తరలించిన లీజూదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణ చేపట్టాలని, కేసులో నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. భూ కబ్జా, అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోని బాధితులతో కలుస్తామన్నారు. అప్పటికీ కదలకపోతే ఇక్కడే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా నాయకులు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి

ఎడిఎ ఆర్.రోజా పుష్పలత

అవగాహన కల్పిస్తున్న ఎడిఎ రోజా పుష్పలత

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాలకు అనుగుణంగా మండలం వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు పట్ల సమగ్ర అవగాహన పెంచుకోవాలని అనంతపురం భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచాలకులు ఆర్.రోజా పుష్పలత సూచించారు. సోమవారం స్థానిక భూసార పరీక్ష కేంద్రంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన 18 మంది మండల వ్యవసాయ అధికారులకు భూసార పరీక్షల పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ రోజా పుష్పలత మాట్లాడుతూ రాష్ట్రీయ కషి వికాస్ యోజన కింద 2023లో చేపట్టనున్న భూసార పరీక్షలకు ల్యాబ్ సిబ్బందితో పాటు మండల వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలకు సిద్ధం చేయడం కోసం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ల్యాబ్‌లో ఉన్న పరికరాలు, కెమికల్స్ ఉపయోగించి ఫలితాలు ఎలా తీయాలి, సిబ్బంది నైపుణ్యం గురించి భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు నాగేంద్ర, ఆదిలక్ష్మి, ఉమామహేశ్వరి, శేఖర్ రెడ్డి ప్రయోగాల ద్వారా వివరించారు. అనంతరం శిక్షణ పొందిన వ్యవసాయ అధికారులకు ఎడిఎ రోజాపుష్పలత చేతుల మీదుగా అందజేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

చలివేంద్రం ఏర్పాటు

అనంతపురం : ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బ్యాంకు ఛైర్ పర్సన్ లిఖిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు సీఈవో, ఒఎస్‌డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐస్‌క్రీములు పంపిణీ

పుట్లూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు శరత్ సాయినాథ్ రెడ్డి ఐస్‌క్రీములు పంపిణీ చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని పరీక్షలు రాసి ఇంటికి వెళ్తున్న విద్యార్థులకు ఐస్‌క్రీములు పంపిణీ చేశారు.

వీధిదీపాలు ఏర్పాటు

ఉరవకొండ : ఉరవకొండ పట్టణం 15వ వార్డులో భాగమైన శివరామిరెడ్డి కాలనీ నుంచి కనేకల్‌కు వెళ్లే రహదారి వరకు వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున సోమవారం వీధి దీపాలను ఏర్పాటు చేయించారు.

In the Court of the Addl. Senior Civil Judge: Anantapuramu
O.S.No.77/2022

Between:
Y.Kondamma ...Plaintiff
And
Y.Viswanatha Reddy & others ...Defendants

NOTICE TO DEFENDANT No.8

D8: S.Rathnamma W/o Sanjeeva Reddy, Koneati Palyam, Kanaganipalli Mandal.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 11-04-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

టి.ఎల్.ఈశ్వర్‌రెడ్డి, వాదిపరం వకీలు
అనంతపురం, సెల్:9490979003.

In the Court of the Senior Civil Judge:Penukonda
I.A.482/2019 I.A.483/2019 I.A.484/2019 I.A.485/2019 I.A.486/2019 I.A.487/2019
A.S.01/2018

Between:
E.Chandra Sekhar Gowd ...Appellant
And
M.Venkata Sivaiah and others ...Respondants

Notice to Respondant No.R9 to R11

To,
R9: M.Rudra Sai S/o M.Gangadhari, 46 years, Chitravathi Road, Puttaparthi (T&M), Sri Sathya Saia Dist.
R10: M.Lakshmidevi W/o M.Nagendra, 65 years, Chitravathi Road, Puttaparthi (T&M), Sri Sathya Saia Dist.
R11: Lalitha W/o Ramesh Naidu, 37 years, Garladinna (T&M), Ananthapuramu Dist.

ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా పై అప్పీలు నందు 2 మరియు 3వ ప్రతివాదులైన ఎం.నాగేంద్ర మరియు ఎం.వెంకటసుబ్బయ్యల మరణానంతరము వారసులుగా చేర్చుటకు దాఖలు చేసిన పై కనబరచిన అర్జీలతో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిన మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై అర్జీలలో 20-04-2023వ తేదిన వాయిదా వేసినారు. కావున 20-04-2023వ తేదిన పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షంగా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఎం.డి. ఆసిఫ్, అడ్వకేట్
పెనుకొండ శ్రీసత్యసాయి జిల్లా.

మహారాజశ్రీ గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.No.51/2022 O.S.No.60/2022

Between:
A.Sharlina D/o C.A. Anthony Raj, W/o Srinivas Vema Gopal, D.No.6/1275-A, Bhagya Nagar, Guntakal, Anantapur Dist.
...Petitioner/Decree Holder
And
Syed Rasool S/o S.A. Khader, Rtd. Rly Employee, D.No.6/1431-B, Bhagya Nagar, Guntakal, Anantapur Dist.
...Respondent/Judgement Debtor

To,
Syed Rasool S/o S.A. Khader, Rtd. Rly Employee, D.No.6/1431-B, Bhagya Nagar, Guntakal, Anantapur Dist.

రెస్పాండెంట్/జడ్జిమెంట్ డెటార్‌కు ఆర్డర్ 21 రూల్ 66
సి.పి.సి. నోటీసు

పై దావాలో డిక్రీ హోల్డరు తన దావా మొత్తం రాబట్టుకొనుటకు నీ యొక్క స్థిరాస్తిని వేలం వేయు నిమిత్తమై దరఖాస్తును దాఖలు చేసినందున పై కోర్టువారు వేలము షరతులు నిర్ణయించుటకు గాను తేది:17-04-2023 వాయిదా వేయబడినది. కావున నీ కేమైనా అభ్యంతరాలున్న యెడల పై తేదీన ఉదయం 10.30 గం॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల మీ పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:17-04-2023.

P.VENKATA NAIDU, J.SURESH KUMAR
Advocates
Guntakal, Cell:7780432231, 9949103653.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: GOOTY
S.O.P.No.03/2023

Between:
1. Kondamuri Pavan Kumar S/o Late K.Divya Prakasham, Christian, aged 72 years, Retired Employee, Resident of D.No.13/235-10, Valmiki Nagar, Guntakal, Anantapuram District, Cell No.8096050349.
2. Kondamuri Swarna Kumari D/o Late K.Divya Prakasham, Christian, aged 67 years, Resident of D.No.13/165-R-16-D4, Sanjeeva Nagar, Guntakal, Anantapuram District, Cell No.8096050349. ...Petitioners

And

NIL ...Respondents

PUBIC NOTICE

ఈ దావాలో అర్జీదారులు/పిటిషనర్స్ అయిన (1) కె.పవన కుమార్ తండ్రి లేట్ కె.దివ్యప్రకాశం, (2) కె.స్వర్ణకుమారి తండ్రి లేట్ కె.దివ్య ప్రకాశం అను వారు కె.దివ్యప్రకాశం వారి మొదటి కుమార్తె అయిన కె.సుజాత గారు టీచర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత 10-03-2021 చనిపోయినారు. సదరు కె.సుజాత గారి పేరు మీద అకౌంట్ నెం.2994101003223 కెనరా బ్యాంక్, న్యూ టౌన్, అనంతపురము నందు ఎస్.బి. అకౌంట్ నందు రూ.2,85,942=84 మరియు అదే బ్యాంక్‌లో లాకర్ డిపాజిట్ క్రింద రూ.10,000=00 వెరసి మొత్తం రూ.2,95,942=84 లు కలవు, మరియు కె.దివ్యప్రకాశం మూడవ కుమార్తె కె.గీతాంజలి గారు 16-10-2016 న చనిపోయినారు. కావున నాల్గవ కుమార్తె కె.సుభాషిని భర్త కె.సందీప్ కుమార్ అలియాస్ ఎస్.కె.సంజీవ కుమార్ దార్ డి.ఓ.పి.నెం.105/2017 క్రింద ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు, అనంతపురము నందు తేది:27-07-2017 న ఇరువురికి విడాకులు మంజూరు చేసియున్నారు. అందువలన కె.సుజాత గారు నామినీగా కె.సుభాషిని గారిని వుంచియున్నారు. కావున సుభాషిని గారు తేది:07-10-2021 నందు చనిపోయినారు. కావున క్రింద కనబరచిన షెడ్యూలు నందు కనబరిచిన మొత్తమునకు పై పిటిషనర్స్ Succession Certificate కొరకు గుత్తి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసుకొనియున్నారు. సదరు విషయమై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా తేది:17-04-2023 న వకీలు ద్వారా గానీ, స్వయంగా గానీ హాజరై తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల మీ పరోక్షముగా తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

SCHEDULE

The details of amount lying in S.B. Account No.2994101003223 of Canara Bank, New Town, Anantapuram belongs to Late Kondamuri Sujatha D/o K.D. Prakasam @ K.D. Prakash.

Amount in S.B. Account Rs.2,85,942=84
Locker Depost Amount Rs. 10,000=00
Rs. 2,95,942=84

(By Order of the Court)

వాయిదా తేది:17-04-2023.

P.VENKATA NAIDU, J.SURESH KUMAR
Advocates
Guntakal, Cell:7780432231, 9949103653.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ నాయకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్, సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడాది కాలంగా ఆపరేషన్ థియేటర్ లేదన్నారు. గర్భిణులు కష్ట ప్రసవాలకు, అత్యవసర సమయాల్లో ఆపరేషన్లు, కుటుంబ నియంత్రణ, కిడ్నీ, డయాలసిస్ ఇతర అనారోగ్య సమస్యలు వస్తే అనంతపురం, కర్నూలుకు వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారన్నారు. ఇతర విభాగాల్లోనూ సరైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీన్ని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రయివేటు ఆసుపత్రుల వారు ఆరోగ్యశ్రీ ఉన్నా వైద్యం చేయడం లేదన్నారు. డబ్బులు చెల్లిస్తేనే వైద్యం చేస్తామని విధంగా ప్రయివేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గుంతకల్లు పట్టణ శివారు ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, కాలువలు, వీధిదీపాలు తదితర మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మించు కోవడానికి రూ.5 లక్షలు రుణాలు ఇవ్వాలని, దుల్హన్, పెళ్లి కానుక పథకాలు ఎటువంటి చదువు నిబంధనలు లేకుండా పేద ప్రజలకి వర్తింపచేయాలన్నారు. రంజాన్, సంక్రాంతి, క్రిస్టమస్ పండుగ సందర్భంగా గతంలో మాదిరి సరుకులు ఉచితంగా పౌరసరఫరాల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌కు, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన రిలే దీక్షలు చేస్తున్న నాయకులకు నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాసులు, మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, రంగమ్మ, జగ్గలి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి, చంద్రశేఖర్, ఓబులేసు, షబ్బీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు సి.రమేష్, వెంకీ, సమీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న గేయానంద్ తదితరులు

శ్రీసత్యసాయి తాగునీటి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్‌కు సిఐటియు నాయకుల వినతి

వినతిపత్రం అందజేస్తున్న ఓబులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ ఎం.గౌతమిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికులకు 3 నెలల బకాయి వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, బోనస్ చెల్లించాలన్నారు. సమస్యలపై సమ్మె చేసిన సందర్భంగా అధికారులు రాతపూర్వకంగా హామీలు ఇచ్చారని తెలిపారు. 20 రోజులైనా అమలు చేయలేదన్నారు. కార్మికులు పస్తులతో పని చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముత్యాల నాయుడుని కూడా కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. నిధులు సమృద్ధిగా ఉన్నాయని డబ్బు సమస్య లేదని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తక్షణమే 3 నెలల వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, బోనస్ వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ అధ్యక్షులు హెచ్.తిప్పేస్వామి, రమేష్‌రెడ్డి, రవి, ఆచారి, వీరంజనేయులు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిములకు రంజాన్ తోఫా పంపిణీ

గుత్తి : పట్టణంలోని 21వ వార్డులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రుఖియా బేగం, రియాజ్ దంపతుల ఆధ్వర్యంలో పేద ముస్లిములకు సోమవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిములకు రంజాన్ తోఫాను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిములు రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసంతో ఉండి భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫాను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఇలాంటి సమయంలో వారికి పండుగకు కావాల్సిన సరుకులను తోఫాగా ఇస్తున్న రుఖియా, రియాజ్ దంపతులు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ డి.వన్నూరుబీ, తహశీల్దారు మహబూబ్ బాషా, సిఐ ఎం.వెంకటరామిరెడ్డి, డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, వైసిపి మండల ఇన్‌ఛార్జి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్ రెడ్డి, బేడల వెంకట రాముడు, గుణశేఖర్‌రెడ్డి, రియాజ్, కౌన్సిలర్లు నజీర్, వాల్మీకి శివ, మార్తాండ హసీనా, వరదరాజులు, నాయకులు ఎం.రంగస్వామి, బి.రమేష్‌రెడ్డి, షఫీ, బింగి కిరణ్, సుంకం రఫీ, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని చాందినీ మసీదులో నిరుపేద ముస్లిములకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మేయర్ మొహమ్మద్ వసీం, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలని నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇషాక్, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే నిలదీస్తా

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

నారా లోకేష్ యువగళం పాదయాత్ర తాడిపత్రి నియోజకవర్గంలో కొనసాగుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించారు. ఇతర నియోజకవర్గాల్లోని నాయకులపై నిరాధార ఆరోపణలు చేసినట్లు తనపైన, వైసిపిపైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. నిరాధార ఆరోపణలు చేస్తే మరుసటి రోజు ఉదయాన్నే లోకేష్ బసచేసే టెంట్ల వద్దకు వెళ్లి నిలదీస్తానని హెచ్చరికలు జారీచేశారు. నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో యువతకు ఏ విధంగా ఉద్యోగం, ఉపాధి కల్పిస్తారో చెప్పాల్సింది పోయి 12 కేసులు ఉంటేనే మంచి కార్యకర్తగా, నాయకులుగా గుర్తిస్తానని రెచ్చగొడుతూ మాట్లాడడం సరికాదన్నారు. వారి భవిష్యత్తును నాశనం చేసే విధంగా పాదయాత్ర చేస్తున్నట్లు ఉందని అన్నారు. అనేక కేసుల్లో నిందితులుగా ఉన్న జేసీ బ్రదర్స్ ఇచ్చిన స్క్రిప్టును తాడిపత్రి నియోజకవర్గంలో చదువుతూ లోకేష్ నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. పాదయాత్ర షెడ్యూల్ ప్రకారం లోకేష్ జూటూరులో ఒకరోజు బస చేయాల్సి ఉందన్నారు. అక్కడి ప్రజలు వారి భూమిని ఏ విధంగా జేసీ బ్రదర్స్ లాక్కున్నది లోకేష్‌కు వివరిస్తారన్న భయంతో పసులూరు వద్ద బస ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఏ నియోజకవర్గంలో ఆ నాయకులు ఇచ్చిన స్క్రిప్టు చదువుతూ వాస్తవ పరిస్థితులు గమనించకుండా పాదయాత్ర సాగుతోందని, ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని లోకేష్ గమనించాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో గత 30 ఏళ్ల పాలన పైన, వైసిపి మూడు సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిపై జేసీ కుటుంబీకులతో బహిరంగ చర్చకు సవాలు విసిరిన విషయాన్ని లోకేష్ తెలుసుకోవాలన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పైన మాట్లాడే అవకాశం లేనందునే లోకేష్, జేసీ బ్రదర్స్ వైసిపి నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, ఇది సరికాదన్నారు. జేసీ బ్రదర్స్ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో, నష్టపరిచారో లోకేష్ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి హయాంలో త్రిశూల్ సిమెంట్ అక్రమ మైనింగ్‌ను ఎండగట్టారని, ఇప్పుడు లోకేష్ ఆ మైనింగ్‌పై స్పందించి తమ పార్టీ అభిప్రాయం తెలియజేయాలన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా శాంతియుత వాతావరణం నెలకొందని, జెసి సోదరుల స్క్రిప్ట్ చదివి గ్రామాల్లో గొడవలు తలెత్తేలా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకపోవడం మంచిదని అభిప్రాయపడ్డారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించేంతవరకు పోరాటం

టిడిపి ఆధ్వర్యంలో పవర్ ఆఫీస్ వద్ద నిరసన

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని టిడిపి నగర అధ్యక్షుడు మారుతికుమార్ గౌడ్ అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో పాతూరు పవర్ ఆఫీస్ కార్యాలయ ఆవరణంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సూరిపూటి రమణ తదితరులు హాజరై మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల కాలంలో ఇప్పటికే 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని, పేద మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి బొంద పెట్టాలని పేర్కొన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో చెత్త పన్ను, నీటి పన్ను, బస్సు ఛార్జీలు, గ్యాస్ ధరలు, పెట్రోలు ధరలు, నిత్యావసర సరుకుల ధరలు, ఇలా అన్ని ధరలు పెంచుకుంటూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు సైకో ప్రభుత్వం పోవాలి. సైకిల్ ప్రభుత్వం రావాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి, అంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, తెలుగు మహిళా అధికార ప్రతినిధి సంగ తేజస్విని, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మహిళా అధికార ప్రతినిధులు వసుందర, కృష్ణవేణి, రాష్ట్ర నాయకులు సిమెంటు పోలన్న, దళవాయి వెంకట నారాయణ, మారెప్ప, కూచి హరి, బంగి నాగ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని టిడిపి ఆధ్వర్యంలో స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టి అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, శశాంక్‌బాబు, వెంకటనారాయణ సూర్యనారాయణ శ్రీనివాస్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, అక్కులన్న పూల ఓబులపతి, రాందాస్, ఆనంద్, రాజా, ఉమాపతి పాల్గొన్నారు.

లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన

ఉరవకొండ : లింగ వివక్ష నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి పద్మ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా విభాగం డెమో భారతి ఆధ్వర్యంలో వజ్రకరూరు మండల పరిధిలోని గడే హెూతూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింగ వివక్ష నిర్మూలనపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డెమో భారతి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆడ పిల్లల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఆడపిల్లలు తక్కువగా ఉండడానికి గల కారణాలను స్థానిక సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. పిసి.కొత్తకోట గ్రామంలో ఆడ పిల్లల సంఖ్య 1000కి 797గా గుర్తించి ఆ గ్రామంలో స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడి వారికి ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. ఆడపిల్లలే అవనికి వెలుగని, వారిని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు.వేణుగోపాల్, కిరణ్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు పద్మావతి, లక్ష్మి, వనజ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత : మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్ : కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సోమవారం పనిముట్లు పంపిణీ చేశారు. మేయర్ మొహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ పరిశుభ్రతలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమైనదన్నారు. కార్మికులకు అవసరమైన అన్ని పనిముట్లతోపాటు వారికి రావాల్సిన అన్ని సౌకర్యాలూ ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

కార్మికులకు పనిముట్లు అందజేత

గృహాలపై విద్యుత్ వైర్లు తొలగించండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

దర్గాహొన్నూరు గ్రామంలోని బీసీ కాలనీలో ఇళ్ల మీదుగా వెళ్తున్న 33 కెవి విద్యుత్ లైన్‌ను తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోరి నాగరాజు ఆధ్వర్యంలో విద్యుత్ ఎఇకి సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు వద్దు అని చెబుతున్నా విద్యుత్ అధికారులు ఇళ్ల మీదుగా విద్యుత్ లైన్ లాగారన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చెలగాటమాడుతున్నారన్నారు. గతంలో 33 కెవి వైర్ తెగి కూలీలపై పడి మృతిచెందిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ వైర్లు తొలగించాలని డిమాండ్ చేశారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

ప్రజాశక్తి-అనంతపురం

ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా ప్రభాకర్‌జి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుష్ సీనియర్ వైద్యాధికారులు నల్లపాటి తిరుపతి నాయుడు, డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బపై అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేపథ్యంలో విద్యార్థులకు వడదెబ్బపై తగిన సూచనలు సలహాలు అందజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ సుదర్శన్‌రెడ్డి యోగా ఇన్‌స్ట్రక్టర్ కృష్ణవేణి, గురురాజా, శాంతమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షపాతం నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అత్యల్ప వర్షపాతం నమోదుపై అవగాహన. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ బి.సహదేవరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రేకులకుంట దగ్గర ఉన్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంస్థానంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12, 13 తేదీల్లో ఉదయం 10 గంటలకు అత్యల్ప వర్షపాతంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు హాజరవుతారన్నారు. రైతులు పాల్గొనాలని కోరారు.

నేరాలు ఘోరాలు

మోటారు పంపుసెట్లు చోరీ

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి చెందిన బాలగంగాధర్, గంజి భాస్కర్ వ్యవసాయ పొలాల్లోని మోటారు పంపుసెట్లను దుండగులు ఆదివారం రాత్రి చోరీ చేశారు. వేరుశనగ పంట చేతికొచ్చే సమయంలో మోటారు పంపుసెట్లు చోరీకి గురి కావడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. చోరీపై ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ

పుట్లూరు : ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో విఆర్‌ఒ గాయాలపాలైన సంఘటన పుట్లూరు మండలం ఎ.కొండాపురం గ్రామం వద్ద సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. విఆర్‌ఒ పెద్దన్న విధుల నిమిత్తం తాడపత్రి నుంచి ద్విచక్రవాహనంలో కడవకల్లు సచివాలయానికి బయలుదేరాడు. ఎ.కొండాపురం వద్ద ద్విచక్రవాహనాన్ని ఓ లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో విఆర్‌ఒ పెద్దన్నకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

రక్షిత మంచినీరు పంపిణీకి శ్రీకారం

అనంతపురం : అనంత అర్బన్ నియోజకవర్గం ప్రజలకు రక్షిత మంచినీరు ఇవ్వాలన్న సంకల్పంతో రక్షిత మంచినీరు కార్యక్రమానికి జనసేన నాయకులు శ్రీకారం చుట్టారు. సోమవారం స్థానిక కోర్టు రోడ్డు వరదాంజనేయ స్వామి దేవాలయంలో నీటి పంపిణీ చేసే వాహనాలకు ప్రత్యేక పూజలు జరిపించి ఆపార్టీ జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ..ప్రస్తుతం మున్సిపల్ నీటిని తాగే పరిస్థితి దాదాపు కనుమరుగవుతోందన్నారు. ప్రతి కుటుంబ రక్షిత మంచినీటి కోసం డబ్బులు వ్యయం చేస్తోందన్నారు. పేద కుటుంబాలపై నీటి భారాన్ని నివారించాలన్న సంకల్పంతో జనసేన రక్షిత మంచినీటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రెండు ట్రాక్టర్లు, ఏడు ఆటోలు మొత్తం తొమ్మిది వాహనాలతో అనంత అర్బన్ నియోజకవర్గ పరిధిలో రక్షిత మంచినీటి ఉచిత పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. హెల్ప్‌లైన్ 9398854513 నంబర్‌కు కాల్ చేసిన 30 నిమిషాల వ్యవధిలోనే వారి ఇంటి ముందుకు వాహనం వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అనంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిసి.వరుణ్ కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవరాయుడు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

కుందుర్పి : మండల పరిధిలోని బసాపురం గ్రామంలో సర్పంచి లలితమ్మ బొమ్మయ్య సొంత నిధులతో చెరువుకట్టపై పెరిగిన కంపచెట్లను జెసిబితో సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు రోజూ చెరువుకట్టపై కంపచెట్ల మధ్యలో వెళుతున్నారన్నారు. విషయం తన దృష్టికి రావడంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సొంత నిధులతో కంపచెట్లు తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శివశంకర్‌రెడ్డి, వీరేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులో చేపలు పట్టేందుకు వేలంపాట

యాడికి : రాయలచెరువు గ్రామంలోని చెరువులో చేపలు పట్టి విక్రయించే హక్కు పొందుటకు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 13వ తేది వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి అరుణ్‌కుమార్, సర్పంచి తలారి అరుణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ నిర్ణయించిన డిపాజిట్ మొత్తం చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని తెలిపారు. 30.6.2023 తర్వాత చేపలు పట్టరాదనే నిబంధనకు లోబడి పాట పాడాలని అన్నారు.

కందికొండ పురస్కారానికి రాఘవేంద్ర ఎంపిక

రాయదుర్గం : కందికొండ రామస్వామి జాతీయ స్మారక పురస్కారం 2023 సంవత్సరానికి రాయదుర్గం పట్టణానికి చెందిన కవి, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాఘవేంద్ర ఎంపికైనట్లు నాగర్ కర్నూలుకు చెందిన నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్ష, కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్ తెలిపారు. 2022 సంవత్సరంలో రాఘవేంద్ర రచించిన దీర్ఘ కవిత 'కల్లంచుల బువ్వ' కందికొండ రామస్వామి స్మారక పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఒక కార్యక్రమంలో రాఘవేంద్రకు కందికొండ రామస్వామి జాతీయ పురస్కారంతోపాటు రూ.10 వేలు నగదును శాలువ మెమొంటో ఇచ్చి సత్కరించనున్నట్లు తెలిపారు. రాఘవేంద్ర పురస్కారానికి ఎంపిక కావడం పట్ల స్థానిక సాహిత్య అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకుల రఘురామయ్యకు సన్మానం

నార్పల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమి, అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక, చేజర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఏప్రిల్ 9, 10 తేదీలలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రపంచ కవితోత్సవంలో 'అందరి నోట- అన్నమయ్య పాట' శీర్షికతో కవితా గానం చేసిన ఆకుల రఘురామయ్యను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా సన్మానించారు. సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, కొల్లి రమావతి, గుత్తా హరి, ఉషారాణితో పాటు వివిధ రాష్ట్రాల కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

బుక్కరాయసముద్రం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న విరూపాక్షేశ్వర్ నగర్, కొట్టాలపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పొందిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దారు మోహన్‌కుమార్, ఎంపీడీవో తేజోత్స్న, ఎంపీపీ సునీత, జెడ్పిటిసి భాస్కర్, సర్పంచ్ పార్వతి, మానేరు కొండమ్మ, పరమేష్ పాల్గొన్నారు.

బెలుగుప్ప : గంగవరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ హరీష్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అందించారు. ఎంపిపి పెద్దన్న, ఎంపిటిసిలు ప్రసాద్, సర్పంచు రుద్రానంద, ఎర్రిస్వామి, వైసీపీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

బీరువా వితరణ

గుత్తి : పట్టణంలోని స్వీట్ సేవియర్స్ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన వృద్ధ, అనాథాశ్రమానికి శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీ మాజీ అధ్యక్షులు దుర్గం రాజలు శెట్టి రాజేంద్రప్రసాద్ సోమవారం బీరువా విరాళంగా ఇచ్చారు. అనాథ పిల్లలు, వృద్ధుల సౌకర్యార్థం బీరువా అందజేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్, ట్రస్ట్ సభ్యులు జగన్నాథ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణులకు డాక్టర్ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం అన్న వితరణ గావించారు. ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుండి వైద్య పరీక్షల నిమిత్తం నాగసముద్రం పిహెచ్‌సి కేంద్రానికి వచ్చే గర్భిణులకు పౌష్టికాహారం అందించడంతోపాటు, సుఖ ప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.

మార్కెట్‌కు వేలంపాట

శెట్టూరు : శెట్టూరు మండల కేంద్రంలోని మార్కెట్ రుసుము వసూలుకు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో సోమవారం వేలం పాట నిర్వహించారు. బసంపల్లి గ్రామానికి చెందిన చెన్నమల్లి రూ.1,40,300 లకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. సర్పంచి ఉరాల కుమార్, ఎంపిటిసి కిష్టప్ప, టిడిపి నాయకులు నాగేష్, రంగనాథశెట్టి, చంద్ర శెట్టి, సిసిఐ నరసింహులు, వన్నూరురెడ్డి, షావుకారి లింగప్ప, ఓబులేసు, రామదాస్ పాల్గొన్నారు.